శ్రీమతి సరస్వతి గారు పంపించిన ఒక లలిత సంగీతం పాట చూడండి. సరస్వతి గారు ఆల్ ఇండియా రేడియో వారి ప్రసార కార్యక్రమం "యువ వాణి" లో ఎన్నో లలిత సంగీతం పాటలు పాడేవారు.

సహృదయంతో మరిన్ని లలిత సంగీతం పాటలు, మీ ముందుకు తీసుకుని రావటానికి అంగీకరించినందుకు సరస్వతి గారికి హృదయపూర్వక ధన్యవాదాలతో.

ఈ లలిత సంగీత స్రవంతికా సంకలనం ఒక ముత్యాల సరాల వాన అవుతుంది అని నా నమ్మకం.

బృందావనమెందుకు
యమునా తటమెందుకు
నా ముందర నీవుంటే
నందన వనమెందుకు

వేణుగానమెందుకు
అమృత పానమెందుకు
మనసులోన నీవుంటే
మరో లోకమెందుకు

తాజ్ మహలు యెందుకు

రోజ పూవులు యెందుకు

మన ప్రేమే మనకుంటే

మరో ప్రేమలెందుకు

లైలా కథ యెందుకు

మజ్ను వ్యధ యెందుకు

మన జంటే మనకుంటే

మరో జంట యెందుకు

బృందావనమెందుకు

యమునా తటమెందుకు

నా ముందర నీవుంటే

నందన వనమెందుకు

Keywords: lalita sangItam, lalita sangIta pATalu, SrImati saraswati, All India Radio Yuva vANi kAryakrama prasAramulu, lalita sangeetam